విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాషపై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5
శనివారం 11 జూలై 2026

# చంద్రబాబు నాయుడు గారి స్వర్ణాంధ్ర విజన్‌తో వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు

- నారా లోకేష్ గారి ఆధునిక సాంకేతిక దృక్పథంతో రైతులకు నూతన అవకాశాలు
- న్యూఢిల్లీలో రెండు రోజుల పాటు జరిగిన జాతీయ స్థాయి వ్యవసాయ వర్క్‌షాప్‌లో పాల్గొన్న శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ
- నిపుణుల అనుభవాలను శింగనమల నియోజకవర్గ రైతులకు చేరవేస్తాం.



అనంతపురం, జూలై 10 (అనంత ప్రభ)

అనంతపురం రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగంలో ఆధునిక సంస్కరణలు, శాస్త్రీయ విధానాలపై లోతైన అవగాహన పెంపొందించుకోవాలనే లక్ష్యంతో న్యూఢిల్లీలోని ఇండియా ఇంటర్నేషనల్ సెంటర్‌లో పీఆర్‌ఎస్ లెజిస్లేటివ్ రీసెర్చ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి వ్యవసాయం, భూమి, నీటి వనరులపై రెండు రోజుల వర్క్‌షాప్‌లో శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ గారు పాల్గొన్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాల ఎమ్మెల్యేలు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, పరిశోధకులు, విధాన రూపకర్తలతో కలిసి నిర్వహించిన ఈ వర్క్‌షాప్‌లో వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సవాళ్లు, భవిష్యత్ అవకాశాలు, రైతుల ఆదాయాన్ని పెంచే మార్గాలు, వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్, నీటి వనరుల సమర్థ వినియోగం, భూ పరిపాలన, జన్యుమార్పు పంటలు, జీన్ ఎడిటింగ్, సుస్థిర వ్యవసాయం, ఆహార భద్రత వంటి కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. వ్యవసాయ రంగంపై ప్రత్యేక మక్కువ, రైతుల సంక్షేమంపై ఉన్న నిబద్ధతతో శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ గారు ఈ జాతీయ స్థాయి వ్యవసాయ వర్క్‌షాప్‌లో అత్యంత ఆసక్తితో పాల్గొన్నారు. వ్యవసాయ రంగంలో ప్రపంచవ్యాప్తంగా అమలవుతున్న ఆధునిక విధానాలు, శాస్త్రీయ సాంకేతికత, నీటి వనరుల సమర్థ వినియోగం, రైతుల ఆదాయాన్ని పెంచే వినూత్న నమూనాలపై ప్రత్యేక దృష్టి సారించి నిపుణులతో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ గారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు రూపొందించిన "స్వర్ణాంధ్రప్రదేశ్ -- 2047" విజన్‌లో వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత కల్పిస్తున్నారని తెలిపారు. రైతు ఆదాయం పెరగడం, నీటి వనరుల సమర్థ వినియోగం, ఆధునిక సాంకేతికతను గ్రామీణ వ్యవసాయంలోకి తీసుకురావడం, విలువ ఆధారిత వ్యవసాయం, ఎగుమతుల ప్రోత్సాహం వంటి లక్ష్యాల సాధనకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. అదేవిధంగా మంత్రి నారా లోకేష్ గారి ఆధ్వర్యంలో వ్యవసాయ రంగంలో డిజిటల్ సాంకేతికత, ఆవిష్కరణలు, యువ రైతులకు నూతన అవకాశాలు, అగ్రిటెక్ సంస్థల ప్రోత్సాహం, సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు చేరవేయడం వంటి కార్యక్రమాలకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ఈ జాతీయ వర్క్‌షాప్‌లో ఇతర రాష్ట్రాల ప్రజాప్రతినిధులు, శాస్త్రవేత్తలతో జరిగిన చర్చల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైతుల కోసం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, వ్యవసాయ సంస్కరణలు, నీటి నిర్వహణ, పంటల ఉత్పాదకత పెంపు, శాస్త్రీయ వ్యవసాయం, మార్కెట్ అనుసంధానం, సాంకేతిక సేవల విస్తరణ వంటి అంశాలను వివరించినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని కేంద్రంగా పెట్టుకుని ముందుకు సాగుతున్న విధానాలు ఇతర రాష్ట్రాల ప్రతినిధుల ప్రశంసలు పొందాయని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ గారు తెలిపారు. ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న ఉత్తమ వ్యవసాయ విధానాలను అధ్యయనం చేసి, శింగనమల నియోజకవర్గ రైతులకు అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. శాస్త్రీయ వ్యవసాయం, సూక్ష్మ నీటిపారుదల, సాంకేతిక ఆధారిత సాగు, మార్కెట్ అవకాశాల విస్తరణ ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి దూరదృష్టి, మంత్రి నారా లోకేష్ గారి ఆధునిక ఆలోచనలతో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగం దేశానికి ఆదర్శంగా నిలిచేలా ప్రభుత్వం వేగంగా పనిచేస్తోందని, ఆ లక్ష్యాల సాధనలో శింగనమల నియోజకవర్గాన్ని ముందంజలో నిలబెట్టేందుకు తాను నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ గారు స్పష్టం చేశారు

## ధర్మవరం మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్‌గా అడ్వకేట్ బిల్లే రవి.. ఎన్డీఏ కార్యాలయంలో ఘన సన్మానం



ధర్మవరం, జూలై 10 (అనంత ప్రభ)

ధర్మవరం మున్సిపాలిటీ మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ గా అడ్వకేట్ బిల్లే రవి నియమితులైన సందర్భంగా శుక్రవారం ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు, శాలువాతో సత్కరించి బిల్లే రవి ని అభినందించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ... లిఅఖిల భారతీయ విద్యార్థి పరిషత్ లో 1999 నుంచే విద్యార్థి నాయకుడిగా తన ప్రజా ప్రయాణాన్ని ప్రారంభించిన బిల్లే రవి విద్యార్థి దశ నుంచే విద్యార్థుల సమస్యల పరిష్కారానికి అలుపెరగని పోరాటం చేశారని కొనియాడారు. అనంతరం భారతీయ జనతా యువ మోర్చా లో పట్టణ కార్యదర్శి, పట్టణ అధ్యక్షుడు, జిల్లా కార్యదర్శి, ఉమ్మడి అనంతపురం జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర పదాధికారి వంటి పలు కీలక బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి విశేష కృషి చేశారని తెలిపారు. అలాగే న్యాయవాదిగా తన వృత్తిలోనూ విశేష సేవలందించిన బిల్లే రవి గారు 2016లో న్యాయ విద్యను పూర్తి చేసి, ధర్మవరం బార్ అసోసియేషన్‌లో రెండుసార్లు ట్రెజరర్‌గా బాధ్యతలు నిర్వహించి న్యాయవాదుల విశ్వాసాన్ని చూరగొన్నారని పేర్కొన్నారు. ప్రజా సేవ పట్ల అంకితభావం, పార్టీ పట్ల నిబద్ధత, న్యాయపరమైన అనుభవాన్ని గుర్తించిన రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ గారి ప్రోత్సాహం, సహకారంతో బిల్లే రవి కి ధర్మవరం మున్సిపాలిటీ మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ బాధ్యతలు దక్కడం ధర్మవరం ప్రజలకు గర్వకారణమని హరీష్ బాబు అన్నారు. మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్‌గా బాధ్యతలు చేపట్టిన బిల్లే రవి, ధర్మవరం మున్సిపాలిటీ తరఫున న్యాయపరమైన అంశాలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారానికి చట్టబద్ధంగా కృషి చేస్తారనే పూర్తి విశ్వాసం ఉందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా బిల్లే రవి గారు మాట్లాడుతూ... తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్ గారికి, పార్టీ నాయకత్వానికి, ధర్మవరం బీజేపీ కుటుంబానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను పూర్తి నిబద్ధతతో, పారదర్శకంగా నిర్వహిస్తూ మున్సిపాలిటీ ప్రయోజనాల పరిరక్షణకు కృషి చేస్తానని చెప్పారు.

ఈ సన్మాన కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే ఓబులేసు, కొంక నాగార్జున, చిన్న లింగమయ్య, నారా కొండయ్య చౌదరి, భక్తవత్సలం నాయుడు, వడ్డే శీన, తదితరులు పాల్గొని బిల్లే రవి కి శుభాకాంక్షలు తెలియజేశారు


## ఎస్ ఐ ఆర్ ఫారం అందజేయుటకు ఇక నాలుగు రోజులే - యం.యం.డి.ఇమామ్, కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు



అనంతపురం, జూలై 10 (అనంత ప్రభ)

అనంతపురం నగరంలోని రెవిన్యూ డివిజనల్ అధికారి ఆధ్వర్యంలో డివిజనల్ పొలిటికల్ స్టాండింగ్ కమిటీ సభ్యులతో శుక్రవారం మధ్యాహ్నం ఎస్ఐఆర్ పై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఆర్డీఓ మాట్లాడుతూ అనంతపురం అర్బన్ నందు ఎస్ ఐ ఆర్ ఎన్యూమరేషన్ ఫారములు డిజిటలైజేషన్ ఇప్పటి వరకు కేవలం 61 శాతం మాత్రమే పూర్తి కావడం జరిగింది అని తెలిపారు. ఈ విషయం పై కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ స్టాండింగ్ కమిటీ సభ్యులు యం.యం.డి.ఇమామ్ మాట్లాడుతూ మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ ఎన్యూమరేషన్ ఫారములు డిజిటలైజేషన్ ప్రక్రియ చేయుటకు కేవలం నాలుగు రోజులు గడువు ఉండటం పై ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలు అనగా ఎస్ఐఆర్ ఫారం నింపుట రాకపోవడం, చనిపోయిన ఓటరు డెత్ సర్టిఫికెట్లు కుటుంబ సభ్యులు అందజేయలేకపోవడం, వృద్ధాప్యంలో ఉన్నటువంటి ఓటర్లు, ఇంటి వద్దకు బిఎల్ఓ, బియల్ ఏ లు వెళ్లిన ఇంటికి తాళం వేసి ఉండడం, ఉద్యోగాల నిమిత్తం పొరుగు రాష్ట్రాలకు వలస వెళ్లి ఉండడం, పల్లెల్లో పట్టణాల్లో రెండు చోట్ల ఓట్లు కలిగి ఉండడం, ఎక్కడ ఓటు కలిగి ఉండాలి అనే విషయంపై సందిగ్ధంలో ఓటర్లు ఉండడం, అతికించడానికి ఫోటోలు లేకపోవడం వల్ల, బి.ఎల్.ఓ. వచ్చి తీసుకుంటారులే అని ఓటర్లు నిర్లక్ష్యంగా ఉండడం ఇలా పలు సమస్యలతో ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో డిజిటిలైషన్ వేగవంతం కాకపోవడం గమనార్హం. ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (రా×=) ఎన్యూమరేషన్ ఫారాలను సమర్పించడానికి చివరి తేదీ జూలై 14. మీ ఓటు హక్కును భద్రపరుచుకోవడానికి మరియు ఓటర్ల జాబితాలో మీ పేరును కొనసాగించడానికి ఈ గడువు లోపు ఫారమ్‌ను అందజేయడం అత్యంత ముఖ్యం. ఒకవేళ మీరు ఈ ప్రక్రియను సులభంగా పూర్తి చేయడానికి ఆన్‌లైన్ ద్వారా సులభంగా సమర్పణ మీరు బూత్ లెవెల్ అధికారి కోసం వేచి ఉండాల్సిన అవసరం లేకుండా ఆన్‌లైన్‌లోనే మీ ఫారమ్‌ను పూర్తి చేయవచ్చు. భారత ఎన్నికల సంఘం అధికారిక శ్రీ వెబ్‌సైట్‌ను సందర్శించండి. మీ మొబైల్ నంబర్ ద్వారా లాగిన్ అవ్వండి లేదా సైన్-అప్ చేయండి. మీ ఆధార్ ఈ-సైన్ ద్వారా కేవలం కొన్ని నిమిషాల్లోనే ఆన్‌లైన్ దరఖాస్తును పూర్తి చేయవచ్చు. ఆఫ్‌లైన్ (భౌతిక) ఫారం సమర్పణ, మీ ప్రాంతానికి సంబంధించిన బూత్ లెవెల్ ఆఫీసర్ కు నేరుగా పూరించిన ఫారమ్‌ను అందజేయవచ్చు. ఒకవేళ మీ ఇంటికి రాకపోతే, మీరు ఫారమ్‌ను ఆన్‌లైన్ నుండి డౌన్‌లోడ్ చేసుకుని, తెల్లటి బ్యాక్‌గ్రౌండ్ ఉన్న పాస్‌పోర్ట్ సైజు ఫోటోను జతచేసి మీ స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో లేదా కి ఇవ్వవచ్చు. భౌతికంగా ఫారం సమర్పించిన తర్వాత నుండి తప్పనిసరిగా రసీదు అడిగి తీసుకోవాలని తెలిపారు. నిర్ణీత గడువు జూలై 14 మీ ఎన్యూమరేషన్ ఫారాన్ని అందజేయకపోతే, రాబోయే ముసాయిదా ఓటర్ల జాబితా నుండి మీ పేరు తొలగించబడే అవకాశం ఉంది. కాబట్టి ఆలస్యం చేయకుండా వెంటనే మీ వివరాలను ధృవీకరించుకోండి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నగర నాయకులు బాబా ఇర్షాద్, బెస్త జగదీష్, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడీ విధి నిర్వహణలో అలసత్వం




కూడేరు, జులై 10 (అనంత ప్రభ)

కూడేరు మండల పరిధిలోని ముద్దలాపురం గ్రామంలో శుక్రవారం రోజున అంగన్వాడి కేంద్రాన్ని మధ్యాహ్నం 3:00 గంటలకే సెంటర్ కు తాళాలు వేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అంగన్వాడి కేంద్రాలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 4:00 గంటల వరకు విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఇచ్చినప్పటికీ జిల్లా కలెక్టర్ ఆదేశాలను బేఖాతార్ చేస్తూ మధ్యాహ్నం మూడు గంటలకే అంగన్వాడీ టీచర్ ఆయా విధుల నుండి నిష్క్రమించి సెంటర్ తాళాలు వేస్తుంటే సెంటర్ల ను పర్యవేక్షించాల్సిన సూపర్వైజర్ ఏమో సెంటర్ల పర్యవేక్షణ పట్టి పట్టనట్లుగా వ్యవహరిస్తున్న తీరు కాలయాపన కోసమే విధులు నిర్వహిస్తున్నట్లుగా స్పష్టంగా అర్థం అవుతోందిని స్థానికులు వాపోతున్నారు. ఇదిలా ఉండగా ప్రభుత్వం అంగన్వాడి సెంటర్లను పర్యవేక్షించడానికి మరియు సెంటర్ యొక్క పనితీరును పర్యవేక్షించడానికి ప్రభుత్వం వారికి లక్షల లక్షల రూపాయలు ప్రజాధనాన్ని వెచ్చించి ఒక్కో సూపర్వైజర్ కు 30 వేల 45 వేల రూపాయల ప్రజాధనాన్ని జీతాల రూపంలో చెల్లిస్తుంటే ఆ సూపర్వైజరు ఏమో అడిగేది ఎవరు అంత మా ఇష్టం అన్నట్టుగా సెంటర్ల పర్యవేక్షణ తీరు సైతం సూపర్వైజర్ కు ఆటపాటగా మారిపోయింది. గతంలో కూడా సూపర్వైజర్ విధి నిర్వహణలో సెంటర్ల పర్యవేక్షణకు పోకుండా అంగన్వాడి కార్యకర్తల ద్వారా ప్రతిఫలాన్ని ఆశించిన దాఖలాలు కూడా ఉన్నట్లు మండల వ్యాప్తంగా బలంగా వినిపిస్తున్నాయి. కూడేరు మండలంలో నిత్యం ఏదో ఒక సెంటర్ నుండి విధులకు మధ్యలోనే డుమ్మా కొట్టి వెళ్ళిపోయిన సందర్భాలు కూడా ఎన్నో ఉన్నాయి. కానీ ఒక ఐసిడిఎస్ సెక్టార్ పరిధిలో సూపర్వైజర్ పనితీరును పర్యవేక్షించడానికి ఒక సిడిపిఓ ను పర్యవేక్షణ అధికారిగా నియమించినప్పటికీ ప్రయోజనం లేకపోయింది. కారణం సూపర్వైజర్లు సిడిపిఓ, ప్రాజెక్ట్ డైరెక్టర్ అందరూ ఏకమై కంచె చేను వేసినట్టుగా విధి నిర్వహణ అధ్వాన్నంగా తయారయింది. కాగా అంగన్వాడి విధి నిర్వహణలో టీచర్, ఆయా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు తీరు ప్రజలను ఆశ్చర్యాన్ని గురిచేస్తుంది. కాగా విషయం ఏమిటంటే అంగన్వాడీ కేంద్రాలను బాగా పర్యవేక్షించినట్లుగా సిడిపిఓలు,సూపర్వైజర్లు పర్యవేక్షణ అంతా సక్రమంగా ఉందన్నట్టుగా ఒక సెంటర్ వద్ద ఫోటో దిగి ఆ ఫోటోతో జిల్లా ఉన్నతాధికారులకు, ప్రాజెక్ట్ డైరెక్టర్ కు సామాజిక మాధ్యమాల ద్వారా ఫోటోలను పంపి ప్రాజెక్ట్ డైరెక్టర్ కే మస్కా కొట్టే విధంగా ఉన్నత అధికారుల మెప్పు పొందుతున్నారే తప్పా వారు నిర్వహిస్తున్న విధుల కు ఎక్కడ కూడా న్యాయం జరగడం లేదు. అంగన్వాడి టీచర్ మరియు సూపర్వైజర్ విధుల్లో అలసత్వం వహిస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఉన్నాప్పటికి ప్రాజెక్ట్ డైరెక్టర్లు మాత్రం పర్యవేక్షణ లేకుండా వ్యవహరిస్తున్న సూపర్వైజరు కు మెమోలు ఇవ్వకుండా కార్యాలయానికి పరిమితమై ప్రజల సొమ్మును జీతాల రూపంలో అందుకుంటున్నారే తప్పా మండలంలో ఎక్కడ కూడా సెంటర్లో విధి నిర్వహణకు తిలాపాపం పాపం తలాపిటికెడు అన్నట్టు సెంటర్లో పనితీరు అద్వానంగా తయారయింది. విధులు అలసత్వంపై ఎవరైనా సమస్యలను ప్రశ్నిస్తారేమోనని పసిగట్టి మండల స్థాయి ఐసిడిఎస్ అధికారులు రాజకీయ పంచన చేరి సమస్యలను ప్రశ్నించిన వారిని టార్గెట్ చేసుకొని ప్రజలను ఇబ్బందికి గురి చేస్తూ సమస్యలను సృష్టిస్తున్నారే కానీ అంగన్వాడి సెంటర్ల మాత్రం విధి నిర్వహణను గాలికి వదిలేస్తున్నారు. ఈ విషయంపై జిల్లా ఉన్నతాధికార స్పందించి విధులకు మధ్యలోనే దుమ్మా కొడుతు సెంటర్ కు తాళాలు వేసి వెళ్లిపోతున్న ఆయా సూపర్వైజర్ పై శాఖపరమైన చర్యలకు ఉపక్రమించాలని చిన్నపిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు

## జై భీమ్ బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిందనూరు నాగరాజు



అనంతపురం, జులై 10 (అనంత ప్రభ)

అనంతపురం ఈరోజు రాజకీయంలో గెలుపు ఉంటుంది ఓటమి ఉంటుంది అలాగని గెలిచిన వాళ్ళందరూ మహారాజులు గారు ఓడిన వాళ్ళందరూ పనికిరాని వాళ్ళు అంతకన్నా కాదు, ఇప్పుడు గెలిచిన వాళ్లలో కొంతమంది ఒకప్పుడు పనికిరాని వాళ్ళు అయి ఉండొచ్చు రాబోయే రోజులలో తిరిగి ఓడిపోయి పని పాట లేకుండా మూలన కూర్చోనూ వచ్చు,గెలిచినాము కదా అని విర్రవీగితే ఆ తర్వాత రోజులలో ప్రజలు మూలన పడేసే రోజు దగ్గరగానే ఉంటుంది.

నిన్నటి రోజున కాలవ శ్రీనివాసులు గారు తను ఏదో ఆకాశం నుంచి ఊడి పడినట్లు మిగతా పార్టీ వాళ్లు మిగతా రాజకీయ నాయకులు అందరూ ఎవరూ తనకు మించి లేరన్నట్టు అపహాస్యంగా మాట్లాడడం జరిగింది. వెయ్యి ఓట్లు పనికిరానివి అన్నట్టుగా మాట్లాడారు కానీ 2014 ఎన్నికల్లో అతనికి 1000 ఓట్లు తగ్గుంటే ఈపాటికి కాలవ శ్రీనివాసులు అనే వ్యక్తికి రాజకీయాలలో నామరూపాలు లేకుండా పోయేవాడు కాదా?

మేము అతని గురించి మాట్లాడే విషయాలలో ఏదైనా అబద్ధం ఉంటే చెప్పాలి, ఏ విషయంలో అసత్యం మాట్లాడామో అని చెప్పకుండా, ఏ విషయాన్నీ కూడా ఇంతవరకు ఖండించకుండా, కనీసం వివరణ కూడా ఇవ్వకుండా అడ్డంగా మాట్లాడి విషయాన్ని వాస్తవాల నుండి ప్రజల దృష్టిని దారి మళ్లించి ఎదురుదాడి చేస్తే భయపడే వాళ్ళు ఎవరూ ఉండరనే విషయాన్ని ఆయన అర్థం చేసుకోవాలి. మేము మాట్లాడిన దాంట్లో ఏదైనా తప్పు ఉందా చెప్పండి. మల్లికేతి చెరవులో, దొడగట్ట చెరువులో, హులికల్లు చెరవులో, రాయదుర్గం నాయిని చెరువులో, మల్లాపురం చెరువులో, వేపరాళ్ళ చెరువులో,యన్.హనుమాపురం చెరువులో, కొండల్లో గుట్టల్లో జరిగిన మట్టి దందాలు అపద్దమా? ఏట్లో ఇసుక దందాలు, నేమకల్లులో కాంతారావు ద్వారా నడిపిస్తున్న అక్రమ క్వారీలు క్రషర్లు, ఓబులాపురం గనుల నుండి అక్రమ ఖనిజం తరలింపు, జాజరకల్లు గ్రామ పరిధిలో అక్రమ క్వారీలు క్రషర్లు,, తన బంధువుల ద్వారా ఇతర రాష్ట్రాలకు ఇసుక ఎగుమతులు, రాయదుర్గంలో నడుస్తున్న మటకా దందా, తన అనుచరుల బెట్టింగుల దందాలు, సెక్స్ స్కాండల్ లో ఇరుక్కుని ఫోటోలు వీడియోలు వైరల్ అయి ప్రజలు అసహ్యించుకున్న ఒక నీచ వ్యక్తిని పవిత్రమైన మురడి ఆంజనేయ స్వామి దేవస్థానానికి పూజారిగా నియమించేందుకు సిఫారసు లేక ఇవ్వడం ఆ తర్వాత డబ్బులు తీసుకోలేదని కార్యకర్తలు చెప్తే ఇచ్చానని అది తప్పే అని క్షమాపణ మీరు చెప్పలేదా మీ అనుచరుల భూ కబ్జాలు అపద్దమా? నీ కుమారుడి అనుచరుడు ఏకంగా పోలీసులపైనే దాడి చేసినా, ఫోటోలు వీడియోలు వైరల్ అయినప్పటికీ అతనిపై చర్య తీసుకోకపోవడం అబద్ధమా? నీ అనుచరులు చేసిన వైద్యం వికటించి నిండు ప్రాణాలు బలైపోవడం అబద్ధమా లేక వారిని వెనకేసుకొచ్చి కాపాడుకోవడం అబద్ధమా? శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో నీ అనుచరులు గర్భగుడిలో ప్రవేశించి తవ్వకాలు జరిపి విగ్రహాలను తీసి పక్కన పెట్టి చేసిన ఘోర అపచారం అబద్ధమా? కర్ణాటక వాసిని పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి వేధింపులకు గురి చేస్తే కర్ణాటకలో ఆత్మహత్య చేసుకుని చనిపోతే కుటుంబ సభ్యులకు డబ్బులు ముట్టజెప్పి పంచాయతీ చేసి మాఫీ చేయడం అపద్దమా? తుంగభద్ర డ్యామ్ కాలువ పనులలో మీ యువ నాయకుడి పేరు వాడుకొని జరిపిన దందా అబద్ధమా? ప్రోటోకాల్ ఉల్లంఘించి మీ కుమారుడు ప్రభుత్వ ప్రారంభోత్సవాలు చేయడం అబద్ధమా? నగరవనం పేరుతో కోట్ల రూపాయలు దోపిడీ జరగడం అబద్ధమా? ఏది అబద్ధమో చెప్పండి వీటిలో చాలా విషయాలు మీ ఆస్థాన పత్రికలలో కూడా వచ్చాయి కదా కనీసం అప్పుడు కూడా మీరు ఖండించలేదు కదా అలాంటప్పుడు బెదిరింపులు ఎందుకు?

రాగద్వేషాలకు అతీతంగా కర్తవ్యం నిర్వహిస్తానని ప్రమాణం చేసి ప్రజా ప్రతినిధిగా ఉన్న మీరు బడిత పూజ చేస్తానని,తాట తీస్తా అని బెదిరించడం మీ అధికార మదానికి మీ దురహంకారాని ప్రతిరూపం, అయినా సరే మీరు చెప్పినట్లే మీ బడిత పూజకు అలాగే తాట తీయించుకోవడాని మేము సిద్ధంగా ఉన్నాం ముహూర్తం ఎప్పుడైనా పెట్టుకోండి. అందరికీ వేదాలు వల్లించి మీరు మాత్రం అధికార మదంతో దుర అహంకారంతో బెదిరింపులకు పాల్పడితే భయపడే వాళ్ళు ఎవరూ ఉండరు. ఓపిక నశించిందని, ఇక వదిలిపెట్టేది ఉండదని,బడిత పూజ చేస్తామని, అంతు చూసామని, తాటతీస్తామని, దురహంకార పూరితమైన అనాగరికమైన బెదిరింపుల ద్వారా మీ

## పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్రాజెక్టుకు భూములిస్తాం న్యాయమైన పరిహారం ఇవ్వాలి



యాడికి, జూలై 10 (అనంత ప్రభ)

యాడికి మండలంలోని కుందనకోట, చింతలాయపల్లి గ్రామాల మధ్య ఏపీ జెన్కో చేపట్టనున్న 950 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్రాజెక్ట్ కోసం భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం న్యాయమైన నష్టపరిహారం చెల్లించాలని బాధిత రైతులు కోరారు. ఈ మేరకు శుక్రవారం యాడికి తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ప్రతాపరెడ్డికి విన్నవించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ తమ కుటుంబాలకు వ్యవసాయ భూములే ప్రధాన జీవనాధారమని తగిన పరిహారం లేకుండా భూములు కోల్పోతే జీవనోపాధి దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు తాము వ్యతిరేకం కాదని, అయితే రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని మార్కెట్ విలువకు అనుగుణంగా న్యాయమైన నష్టపరిహారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుందనకోట, చింతలాయపల్లి గ్రామాలకు చెందిన పలువురు రైతులు పాల్గొన్నారు

## యాడికి కాలువలో పూడిక తొలగింపు వేగవంతం



యాడికి, జూలై 10 (అనంత ప్రభ)

యాడికి మండలం పచ్చారుమేకలపల్లి సమీపంలోని యాడికి కాలువలో ముళ్లకంపలు, పూడిక మట్టి తొలగింపు పనులు కొనసాగుతున్నాయి. ఈ పనులను గురువారం తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ప్రారంభించగా, శుక్రవారం మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. కాలువలో పేరుకుపోయిన పూడిక, ముళ్లకంపలను పూర్తిస్థాయిలో తొలగించడం వల్ల నీటి ప్రవాహం సాఫీగా సాగి రైతులకు సాగునీరు సమృద్ధిగా అందుతుందని ఆయన తెలిపారు. రైతుల ప్రయోజనాల దృష్ట్యా పనులను వేగంగా పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ఈ పనులు పూర్తయితే కాలువ నీటి సరఫరా మెరుగుపడి వ్యవసాయానికి ఎంతో ఉపయోగపడుతుందని రైతులు హర్షం వ్యక్తం చేశారు

## వర్షాలు కురిసి రైతులకు సమృద్ధిగా పంటలు పండాలని శ్రీమారెమ్మదేవికి 101 బిందెలతో జలాభిషేకం




మంత్రాలయం, జులై 10 (అనంత ప్రభ)

కౌతాళంమండలంలోరైతులువేసినపంటలకుసమృద్ధిగావర్షాలుకురిసిమంచిదిగుబడులురావాలనికోరూతూఎస్సీకాలనీలోవెలసినశ్రీవారెమ్మదేవిఆలయంలోప్రత్యేకపూజలనిర్వహించారు. ఆలయపెద్దల ఆధ్వర్యంలోఅమ్మవారిపాదాలకుభక్తిశ్రద్ధలతో101బిందెలనీటితోజలాభిషేకంచేశారు. అనంతరంరైతులకుఅనుకూలంగావర్షాలుకురిసి పంటలుబాగాపండాలనిప్రత్యేకప్రార్థనలుచేశారు. దేవాలయపెద్దల పిలుపుమేరకుభక్తులుపెద్దసంఖ్యలోపాల్గొనిఅమ్మవారిఆశీర్వాదాలు పొందారు. ఈకార్యక్రమంలోమాజీసర్పంచ్అవతారం, మాజీసర్పంచ్పాల్దినకర్, ఆలయపెద్దలుఎస్. లింగన్న, ఎం. కాలయ్య, ఎం. ఎల్లప్ప, ఎస్. ఈరన్న, కె. నూకయ్య, బి. చిన్న, బి. వెంకటేష్, సుంకేసులఈరన్న, ఎస్. ఎంకప్ప, ఎం. పరసప్ప, ఎస్. పరసప్ప, కార్యకర్తలు, గ్రామపెద్దలు, భక్తులుతదితరులుపాల్గొన్నారు




## కుటుంబ జనాభా పై ప్రణాళిక తప్పనిసరి - కలెక్టర్ ఆనంద్



అనంతపురం, జూలై 10 (అనంత ప్రభ)

అనంతపురం ఈరోజు ప్రతి కుటుంబంలో సభ్యుల సంఖ్య పై ప్రణాళికాబద్ధమైన ఆలోచన చేయాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ పిలుపునిచ్చారు. శనివారం జరగనున్న ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా శుక్రవారం కలెక్టర్ ఛాంబర్ లో ఫ్లెక్సీ, గోడ పత్రికలను జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఈ బి దేవి తో పాటు విడుదల చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 12వ తేదీ నుండి 18 వ తేదీ వరకు గ్రామస్థాయిలో ,మండల స్థాయిలో ,జిల్లా స్థాయిలో ,జనాభా నియంత్రణ, కాన్పుల మధ్య ఎడమ, తల్లి బిడ్డల ఆరోగ్యం, బాలిక వివాహాల అనర్థాల పై అవగాహన శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏడు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖతోపాటు మున్సిపాలిటీ, మహిళా శిశు సంక్షేమ శాఖ, సెర్ఫ్, మెప్మా, పంచాయతీ రాజ్ శాఖలు, విద్యాశాఖ, మరియు స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేసి అవగాహన కల్పిస్తాయన్నారు. శనివారం రోజు అనంతపురం నగరంలో జనాభా దినోత్సవం సందర్భంగా జిల్లా ఆరోగ్య శాఖ కార్యాలయం నుండి ర్యాలీ నిర్వహించ ఉన్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఈ బీ దేవి తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి నాగరాజు, గణాంక అధికారి మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు

## పంట బీమా తప్పనిసరి గడువులోగా నమోదు చేసుకోండి



యాడికి, జులై 10 (అనంత ప్రభ

ఖరీఫ్ 2026, 27 సీజన్‌లో పంట నష్టాల నుంచి రక్షణ పొందేందుకు రైతులు తప్పనిసరిగా పంట బీమా చేయించుకోవాలని యాడికి మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా తెలిపారు. సూపర్ ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో, రైతులకు ఆర్థిక భరోసా కల్పించడంలో పంట బీమా కీలకమని తెలిపారు. పంటల వారీగా రైతులు చెల్లించాల్సిన ప్రీమియం వేరుశనగకు రూ.640, పత్తికి రూ.1,140, అరటికి రూ.3,000, కందికి రూ.80, జొన్నకు రూ.84, మొక్కజొన్నకు రూ.132, ఆముదానికి రూ.80గా నిర్ణయించినట్లు వివరించారు.

రైతులు ముందుగా స్వీయ ధ్రువీకరణ పత్రం ద్వారా పంట వివరాలు నమోదు చేసుకుని, ఆధార్ కార్డు, పట్టాదారు పాసుపుస్తకంతో సమీప కామన్ సర్వీస్ సెంటర్ (సీఎస్సీ)లో బీమా కోసం దరఖాస్తు చేసి ప్రీమియం చెల్లించాలని సూచించారు. వేరుశనగ, పత్తి, అరటి పంటలకు 15 జూలై 2026 వరకు, కంది, జొన్న, మొక్కజొన్న, ఆముదం పంటలకు 31 జూలై 2026 వరకు గడువు ఉందని తెలిపారు. నిర్దేశిత గడువులోపు బీమా నమోదు చేసుకోని రైతులకు పంట నష్టపరిహారం వర్తించదని స్పష్టం చేశారు. అందువల్ల ప్రతి రైతు గడువులోగా పంట బీమా నమోదు చేసుకుని తమ పంటలకు రక్షణ కల్పించుకోవాలని మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా కోరారు

## విద్యుత్ అదాలత్‌లో 23 ఫిర్యాదులు




యాడికి జూలై 10 (అనంత ప్రభ)

విద్యుత్ వినియోగదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు యాడికి మండల కేంద్రంలో శుక్రవారం ప్రత్యేక విద్యుత్ అదాలత్ నిర్వహించారు. విద్యుత్ శాఖ కార్యాలయ సమీపంలో యాడికి విద్యుత్తు అసిస్టెంట్ ఇంజనీర్ విజయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి అదాలత్ చైర్మన్, రిటైర్డ్ న్యాయాధికారి శ్రీనివాస ఆంజనేయ మూర్తి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదులను నేరుగా స్వీకరించి సత్వర పరిష్కారం అందించడమే విద్యుత్ అదాలత్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. యాడికి మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన వినియోగదారులు మొత్తం 23 ఫిర్యాదులు అందజేసినట్లు విద్యుత్ అధికారులు వెల్లడించారు. అర్జీలను పరిశీలించి నిబంధనల మేరకు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక సభ్యులు జి. మధుకుమార్, సాంకేతిక సభ్యులు ఏ. శ్రీనివాసబాబు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వసంతయ్య, విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది, వినియోగదారులు పాల్గొన్నారు.

## ప్రజలకు నాణ్యమైన సేవలే లక్ష్యంగా సితార గ్రాండ్ హోటల్ ప్రారంభం




ఆదోని, జూలై 10 (అనంత ప్రభ)

ఆదోని పట్టణంలోని అస్పరి రోడ్డులో చేకూరి ఫంక్షన్ హాల్ దిగువన నూతనంగా ఏర్పాటు చేసిన సితార గ్రాండ్ హోటల్‌ను ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పి.వి. పార్థసారథి ఘనంగా ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన అనంతరం హోటల్‌లోని డైనింగ్ హాల్, వసతి గదులు, ఇతర సౌకర్యాలను పరిశీలించి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆదోని ప్రజలకు నాణ్యమైన ఆహారం, మెరుగైన వసతి, మర్యాదపూర్వక సేవలను అందించే లక్ష్యంతో సితార గ్రాండ్ హోటల్ ప్రారంభం కావడం ఆనందదాయకమన్నారు. ఆధునిక హంగులతో ఏర్పాటు చేసిన ఈ హోటల్ పట్టణ ప్రజలతో పాటు ప్రయాణికులకు కూడా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. మల్టీ క్యూజిన్ వంటకాలతో పాటు విశాలమైన ఏసీ డైనింగ్ హాల్, కుటుంబాలు మరియు ప్రయాణికుల కోసం ఏసీ, నాన్-ఏసీ గదులను అందుబాటులో ఉంచడం అభినందనీయమన్నారు. పరిశుభ్రత, నాణ్యతకు ప్రాధాన్యత ఇస్తూ వినియోగదారుల విశ్వాసాన్ని సంపాదించాలని యాజమాన్యానికి సూచించారు. హోటల్ యాజమాన్యం మాట్లాడుతూ వినియోగదారుల సంతృప్తే తమ ప్రధాన లక్ష్యమని, నాణ్యమైన భోజనం, పరిశుభ్రమైన వసతి, మర్యాదపూర్వక సేవలను సరసమైన ధరలకు అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బీజేపీ నాయకులు, వ్యాపారవేత్తలు, ప్రముఖులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని హోటల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజా సంక్షేమంతో రాష్ట్ర అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం




ఆదోని, జూలై 10 (అనంత ప్రభ)

రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఏపీ స్టేట్ కురుబ-కురుమ కార్పొరేషన్ చైర్మన్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మాన్వి దేవేంద్రప్ప అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తూ రాష్ట్రాన్ని పురోగతి పథంలో నడిపిస్తోందని తెలిపారు. దేశవ్యాప్తంగా పెట్టుబడిదారులు ఆంధ్రప్రదేశ్‌పై విశ్వాసం ఉంచి భారీగా పెట్టుబడులు పెడుతున్నారని, గత రెండేళ్లలో రాష్ట్రానికి రూ.24 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు రావడం ప్రభుత్వంపై ఉన్న నమ్మకానికి నిదర్శనమన్నారు. ఈ పెట్టుబడుల ద్వారా యువతకు విస్తృత స్థాయిలో ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. రాయలసీమ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని, కర్నూలులో డ్రోన్ సిటీ, మడకశిరలో సోలార్ ప్లాంట్, పుట్టపర్తిలో విమానయాన రంగ ప్రాజెక్టులు, కడపలో స్టీల్ ప్లాంట్, చిత్తూరులో రాయల్ ఎన్‌ఫీల్డ్ పరిశ్రమ ఏర్పాటు వంటి ప్రాజెక్టులు ప్రాంత అభివృద్ధికి దోహదపడుతున్నాయని వివరించారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం ముందంజలో ఉందని, అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, అన్న క్యాంటీన్లు వంటి సంక్షేమ పథకాలతో పాటు మెగా డీఎస్సీ, పోలీసు కానిస్టేబుల్ నియామకాల ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లి ప్రజల్లో అవగాహన కల్పించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రాష్ట్ర అభివృద్ధిని చూసి ప్రతిపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నాయని ఆరోపిస్తూ, అలాంటి ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని కోరారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి ప్రతి కార్యకర్త ప్రజలతో మమేకమై పనిచేయాలని మాన్వి దేవేంద్రప్ప పిలుపునిచ్చారు

## నూతన ఫోటో స్టూడియో ప్రారంభించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజు



కూడేరు, జులై 10 (అనంత ప్రభ)

కూడేరు మండల కేంద్రంలోని జాతీయ రహదారి ప్రక్కన నూతన ఫోటో స్టూడియో ప్రారంభోత్సవానికి సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు . అనంతరం సర్కిల్ ఇన్స్పెక్టర్ చేతుల మీదుగా నూతన ఫోటో స్టూడియోను రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా నాయకులు మాజీ సర్పంచ్ సంగం అధ్యక్షులు అరవకూరు ప్రసాద్, మాజీ ఎంపిటిసి భాస్కర్ గౌడ్, అంకె ఎర్రి స్వామి, ఫోటో స్టూడియో నాని తదితరులు పాల్గొన్నారు

## సైట్రీస్, ఇన్ఫోసిస్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం




కూడేరు, జులై 10 (అనంత ప్రభ)

కూడేరు మండల పరిధిలోని ఉదిరిపికొండ గ్రామంలో శుక్రవారం రోజున సైట్రీస్ మరియు ఇన్ఫోసిస్ సంస్థల ఆధ్వర్యంలో రైతులకు మొక్కల పెంపకంపై ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సైట్రీస్ ప్రోగ్రాం మేనేజర్ కేశవ, సుష్మ సుప్రజ తో పాటు ఫీల్డ్ కోఆర్డినేటర్లు హరి, వీరనారాయణ స్వామి పాల్గొన్నారు. అనంతరం రైతులకు మొక్కల పెంపకంలో పెంపకంలో ఎదురయ్యే సందేహాలు, మొక్కలలో వచ్చే తెగుళ్లు, వాటి నివారణ, కత్తిరింపులు, మట్టి పరీక్ష నమూనాల సేకరణ తదితర అంశాలపై నిపుణులు వివరించారు. ఈ శిక్షణలో ఉదిరిపికొండ, శివరాంపేట, జల్లిపల్లి, కొర్రకోడు గ్రామాలకు చెందిన సుమారు 60 మంది రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం పై రైతులకు పలు సందేహాలను నివృత్తి చేశారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## బీఎల్ఓ సర్వేలో ప్రతి ఓటరు తప్పనిసరిగా పాల్గొనాలి : పరిగెల నారాయణ



ఆదోని, జులై 10 (అనంత ప్రభ)

బీఎల్ఓలు నిర్వహిస్తున్న ఓటరు వివరాల ధ్రువీకరణ సర్వేలో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాల్గొని తమ ఓటు వివరాలను పరిశీలించుకోవాలని ప్రచార అధ్యక్షుడు పరిగెల నారాయణ కోరారు. ఆదోని పట్టణంలోని 17వ వార్డుతో పాటు అన్ని వార్డుల ప్రజలు, కార్యకర్తలు, నాయకులు, యువత తమ పేరు ఓటరు జాబితాలో సక్రమంగా ఉందో లేదో తనిఖీ చేసుకుని, అవసరమైతే వెంటనే మార్పులు, చేర్పులు చేయించుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి కుటుంబం తమ సభ్యులందరి ఓటరు వివరాలను ధ్రువీకరించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 15వ తేదీతో గడువు ముగియనున్నందున చివరి వరకు వేచి చూడకుండా వెంటనే బీఎల్ఓలను సంప్రదించి సర్వే పూర్తి చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి ఓటు ప్రజాస్వామ్యానికి బలమని, ప్రతి పౌరుడు తన ఓటు హక్కును కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని పరిగెల నారాయణ పేర్కొన్నారు.

## ఎగ్గట్టి కుటుంబ వివాహ వేడుకలో పాల్గొన్న గుడిసె ఆది కృష్ణమ్మ



ఆదోని, జూలై 10 (అనంత ప్రభ)

ఆదోని పట్టణంలోని చేకూరి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఎగ్గట్టి కుటుంబ వివాహ వేడుకలో కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, వారి దాంపత్య జీవితం ఆయురారోగ్యాలు, ఆనందం, ఐశ్వర్యాలతో సుఖసంతోషాల మధ్య సాగాలని ఆకాంక్షిస్తూ ఆశీర్వదించారు. అనంతరం ఎగ్గట్టి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులను ఆప్యాయంగా పలకరించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు, ఆహ్వానితులు పాల్గొన్నారు

## మూడ్రోజులే మిగిలిన గడువు.. ఎస్ఐఆర్ ఓటరు ధ్రువీకరణ తప్పనిసరిగా పూర్తి చేయండి

ఆదోని, జూలై 10 (అనంత ప్రభ)
నియోజకవర్గంలోని నిజాముద్దీన్ కాలనీలో ఎస్ఐఆర్ (ప్రత్యేక సమగ్ర సవరణ) ఓటరు ధ్రువీకరణ కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, మున్సిపల్ కౌన్సిలర్ ఆర్. ఫయాజ్ అహ్మద్ నిజామీ ఆధ్వర్యంలో నిర్వహించారు. 144, 145, 146 బూత్‌ల పరిధిలో బీఎల్‌ఓలు, బూత్ కమిటీ సభ్యులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలిస్తూ ధ్రువీకరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఫయాజ్ అహ్మద్ మాట్లాడుతూ మరో మూడు రోజుల్లో వెరిఫికేషన్ గడువు ముగియనున్నందున ప్రతి అర్హత కలిగిన ఓటరు ఆలస్యం చేయకుండా ధ్రువీకరణ పూర్తి చేసుకోవాలని కోరారు. వెరిఫికేషన్ చేయని వారి పేర్లు ఓటరు జాబితా నుంచి తొలగించబడే అవకాశం ఉన్నందున ఎలాంటి నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. అవసరమైతే సంబంధిత బీఎల్‌ఓ, బీఎల్‌ఏ లేదా ఎన్నికల అధికారులను సంప్రదించి ప్రక్రియ పూర్తి చేసుకోవాలని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు విలువైనదని, ప్రతి కుటుంబం తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. వెరిఫికేషన్



కోసం ఓటరు గుర్తింపు కార్డు, పాత ఓటరు వివరాలు, ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులు, ఒక పాస్‌పోర్ట్ సైజు ఫోటోను సమర్పించాలని సూచించారు. నిర్ణీత గడువులోపు ప్రతి అర్హత కలిగిన ఓటరు ఎస్ఐఆర్ ధ్రువీకరణ పూర్తి చేసుకుని తమ ఓటు హక్కును కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.

## యువగళం 1000 కి.మీ. పైలాన్‌కు సరికొత్త శోభ

### --సుందరీకరణ పనులను పరిశీలించిన కొంకా ఉమాపతి నాయుడు

ఆదోని, జూలై 10 (అనంత ప్రభ)
తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ చేపట్టిన చారిత్రాత్మక యువగళం పాదయాత్రకు ప్రతీకగా ఆదోని నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన 1000 కిలోమీటర్ల పైలాన్ సుందరీకరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఎన్టీఆర్ ట్రస్ట్ ఆదేశాల మేరకు చేపట్టిన ఈ పనులను టీడీపీ సీనియర్ నాయకుడు కొంకా ఉమాపతి నాయుడు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పైలాన్ పరిసరాల్లో జరుగుతున్న సుందరీకరణ పనులను క్షుణ్ణంగా పరిశీలించిన ఆయన, యువగళం పాదయాత్ర జ్ఞాపకాన్ని శాశ్వతంగా నిలిపేలా ఈ ప్రాంతాన్ని ఆదర్శవంతంగా అభివృద్ధి చేయాలని సంబంధిత వారికి సూచించారు.



ప్రజలు సందర్శించే ప్రదేశంగా తీర్చిదిద్దే లక్ష్యంతో పరిశుభ్రమైన వాతావరణం, పచ్చదనం, ఆకర్షణీయమైన ల్యాండ్‌స్కేపింగ్, తాగునీరు, కూర్చునే సదుపాయాలు, విద్యుత్ వెలుగులు వంటి మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. యువతకు స్ఫూర్తినిచ్చిన యువగళం పాదయాత్రకు ఈ పైలాన్ చిరస్థాయి గుర్తుగా నిలవాలని, భవిష్యత్ తరాలకు ఆ ఉద్యమ స్ఫూర్తిని తెలియజేసే కేంద్రంగా అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. చేపట్టిన ప్రతి పనిలో నాణ్యతకు ప్రాధాన్యం ఇచ్చి నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. సుందరీకరణ పూర్తయిన అనంతరం ఈ పైలాన్ ఆదోని నియోజకవర్గంలో ప్రత్యేక ఆకర్షణగా నిలవడంతో పాటు యువగళం పాదయా-త్రకు చిరస్మరణీయ చిహ్నంగా నిలుస్తుందని స్థానిక నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ ట్రస్ట్ ప్రతినిధులు పాల్గొన్నారు









## కరివేపాకుని ఇలా తింటే షుగర్ ఉన్నవారికి మంచిదట..



కరివేపాకు ఆరోగ్యానికి నిజంగా చాలా మంచిది. అంతేకాకుండా, దీనిని వాడడం వల్ల జుట్టు సమస్యలు కూడా దూరమవుతాయని చెబుతున్నారు నిపుణులు. దీనిని అనేక రకాలుగా తీసుకుంటాం. కరివేపాకు పచ్చడి, వంటల్లో వాడడం, కరివేపాకు రైస్ ఇలా ఎన్నో రకాలుగా వాడతాం. దీంతో ఆరోగ్యంతో పాటు జుట్టుకి హెల్ప్ చేస్తుంది. అయితే, జుట్టు రాలడాన్ని దూరం చేసేందుకు కరివేపాకుని ఎలా వాడాలో ఇప్పుడు చూద్దాం.

జుట్టు ఆరోగ్యానికి..

కరివేపాకు జుట్టు రాలడాన్ని తగ్గించడమే కాకుండా నెరసిపోవడాన్ని కూడా దూరం చేసి జుట్టు పెరిగేలా చేస్తుంది. ఇక మైగ్రేన్ వంటి తలనొప్పులని కూడా దూరం చేస్తుంది. దీంతో పాటు రక్తంలో చక్కెర స్థాయిలను దూరం చేసి బరువు తగ్గడానికి హెల్ప్ చేస్తుంది. హార్మన్ల సమస్యల్ని దూరం చేస్తుంది.

జుట్టుకి కరివేపాకు..

కరివేపాకు హెయిర్ మాస్క్, హెయిర్ ఆయిల్‌ని వాడడం వల్ల చుండ్రు, జుట్టు రాలడం, తెల్లబడడం వంటి సమస్యలన్నీ దూరమవుతాయి. దీంతో పాటు జుట్టు పెరిగేలా చేస్తుంది.

చుండ్రు దూరం..

కరివేపాకుని మిక్సీ పట్టి మజ్జిగలో కలిపి పేస్టలా చేయండి. దీనని తలకు పట్టించాలి. ఆరిపోయాక నీటితో కడగాలి. వారానికి రెండు, మూడు సార్లు ఇలా చేస్తే సమస్య దూరం..

నోటి దుర్వాసన..

చాలా మందికి అనేక కారణాలతో నోటి నుండి దుర్వాసన వస్తుంది. అలాంటి సమస్యకి కరివేపాకుతో చెక్ పెట్టొచ్చు. దీని కోసం 5 తాజా కరివేపాకులని తీసుకుని 5 నిమిషాల పాటు నమలాలి. తర్వాత మీ నోటిని నీటితో క్లీన్ చేసుకోండి. దీంతో నోటి దుర్వాసన దూరం.

బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్..

షుగర్ పేషెంట్స్‌కి కరివేపాకు బాగా హెల్ప్ చేస్తుంది. దీనిని చట్నీలా చేసుకుని తినడం, వారి డైట్‌లో యాడ్ చేసుకోవాలి. కరివేపాకులోని ఫ్లేవనాయిడ్స్ బాడీలోని కార్బోహైడ్రేట్స్ నుండి గ్లూకోజ్‌కి జీవక్రియను నిరోధిస్తాయి. దీంతో రక్తంలో చక్కెర నిల్వల్ని నియంత్రించడంలో సాయపడతాయి.

## మీ జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచే.. ఆహారాలు ఇవే..!

జీర్ణ సమస్యలు సాధారణంగా.. అనారోగ్యకరమైన ఆహారం, నిశ్చల జీవనశైలి కారణంగా ఎదురవుతూ ఉంటాయి. మనం తీసుకునే ఆహారాన్ని జీర్ణం చేయడంతోపాటు.. శరీరానికి అవసరమైన పోషకాలను శోషించుకొని వ్యర్థాలను బయటకు నెట్టేయడంలో జీర్ణవ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుంది. జీర్ణవ్యవస్థ సరిగ్గా పని చేయకపోతే.. మలబద్ధకం, యాసిడ్ రిఫ్లక్స్, ఎసిడిటీ, గ్యాస్, అజీర్ణం, త్రేనుపు, గుండెల్లో మంట, ఇరిటేటబుల్ బౌల్ సిండ్రోమ్ వంటి సమస్యలు ఎదురవుతాయి. జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడంలో, పనితీరును మెరుగుపరచడంలో కొన్ని ఆహార పదార్థాలు సహాయపడతాయి. మీ జీర్ణ వ్యవస్థను రక్షంచే ఆహారాలు ఏమిటో తెలుసుకోవాలంటే.. ఈ స్టోరీ చదివేయండి.

పెరుగు..
మీ జీర్ణవ్యవస్థ ఆరోగ్యాన్ని పెంపొందించే మరో అద్భుతమైన ఆహారం పెరుగు. పెరుగులోని ప్రోబయోటిక్స్ గట్ మైక్రోబయోమ్ సమతుల్యతను మెరుగుపరుస్తుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మనం తీసుకున్న ఆహారం సులభంగా జీర్ణమై, కడుపుబ్బరం వంటి సమస్యలను దూరం చేసే మంచి బ్యాక్టీరియాను ఉత్పత్తి చేయడంలో పెరుగు సమర్థంగా పనిచేస్తుంది. దీన్ని ఆహారంలో భాగం చేసుకుంటే.. జీర్ణక్రియ సాఫీగా జరిగి, తేన్పులతో పాటు ఇతర జీర్ణ సంబంధిత సమస్యలు దూరం అవుతాయి.

అల్లం..
వికారం, ఉబ్బరం, అజీర్ణం వంటి జీర్ణ సమస్యలకు చికిత్స చేయడానికి అల్లాన్ని ఎన్నో శతాబ్దాలుగా వాడుతున్నారు. అల్లంలో జింజెరోల్స్, షోగోల్స్ అనే సమ్మేళనాలు ఉంటాయి. ఇవి జీర్ణవ్యవస్థలో మంటను తగ్గిస్తుయి. జీర్ణక్రియను ప్రోత్సహించడలో సహాయపడతాయి. అల్లం జీర్ణవ్యవస్థలోని కండరాలను సడలించడంలో సహాయపడుతుంది. ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలను నివారిస్తుంది. రోజుకు రెండు లేదా మూడు సార్లు చిన్న అల్లం ముక్కను తీసుకోవడం వల్ల తేన్పుల సమస్య నుంచి ఉపశమనం పొందచ్చు.

ఓట్స్..
ఓట్స్‌లో కరిగే ఫైబర్ మెండుగా ఉంటుంది. ఇది పేగు కదలికలను నియంత్రించడంలో, మలబద్ధకాన్ని నివారించడంలో సహాయపడుతుంది. కరిగే ఫైబర్ ఫైబర్ పేగులో జెల్ లాంటి పదార్థాన్ని ఏర్పరుస్తుంది, ఇది జీర్ణవ్యవస్థ ద్వారా ఆహార మార్గాన్ని నమ్మెదిస్తుంది. దీంతో.. శరీరం పోషకాలను మరింత సమర్థవంతంగా గ్రహించుకోగలదు.

బొప్పాయి..
బొప్పాయిలో పపైన్ అనే ఎంజైమ్ ఉంటుంది. పాపైన్ ప్రొటీయోలైటిక్ ఎంజైమ్, అంటే ఇది జీర్ణవ్యవస్థలో ప్రోటీన్లను విచ్ఛిన్నం చేయడానికి సహాయపడుతుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడానికి సహాయపడుతుంది. ఇది గ్యాస్, ఉబ్బరం, గ్యాస్ వంటి జీర్ణ సంబంధిత సమస్యలను దూరం చేస్తుంది. బొప్పాయిలో ఫైబర్ ఉంటుంది, ఇది ప్రేగు కదలికలను నియంత్రిస్తుంది. మలబద్ధకాన్ని దూరం చేస్తుంది.

పుదీనా..
పుదీనా.. ఉబ్బరం, అజీర్ణం, వికారం వంటి జీర్ణ సమస్యలకు చికిత్స చేయడానికి ఔషధంలా పనిచేస్తుంది. పుదీనాలో.. జీర్ణాశయ కండరాలను సడలించడానికి సహాయపడే సమ్మేళనాలు ఉంటాయి. ఇది ఉబ్బరాన్ని నివారించడంలో, జీర్ణక్రియను మెరుగుపరచడంలో తోడ్పడుతుంది. పుదీనా జీర్ణవ్యవస్థలో మంటను తగ్గిస్తుంది, ఇరిటేటబుల్ బౌల్ సిండ్రోమ్ సమస్యను పరిష్కరిస్తుంది.



## తీపి పదార్థాలు తినాలన్న కోరిక పెరిగిపోతోందా? అయితే జాగ్రత్త ఈజీ..రుచేసుకోవచ్చు

తీపి పదార్థాలను తినాలన్న కోరిక అందరికీ ఉంటుంది. కాస్త తీపి తిన్నాక ఆ కోరిక తగ్గిపోతుంది. కానీ కొందరికి రోజురోజుకి తీపిగా ఉండే పదార్థాలను తినాలన్న కోరిక ఎక్కువైపోతూ ఉంటుంది. అలా తీపి ఆహారాల కోరిక పెరుగుతుందంటే అంటే భవిష్యత్తులో కొన్ని రకాల మానసిక సమస్యలు వచ్చే అవకాశం ఉందని చెప్పే ఒక హెచ్చరికగా భావించాలి. అల్జీమర్స్ వ్యాధి... జ్ఞాపకశక్తి, ఆలోచన , సామాజిక సామర్థ్యాలను ప్రభావితం చేస్తుంది. తీపి ఆహారం తినాలన్న కోరిక అధికంగా ఉన్నవారికి సమీప భవిష్యత్తులో ఈ అల్జీమర్స్ వ్యాధి వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు అధ్యయనకర్తలు. దీన్నే డిమెన్షియా అని కూడా అంటారు. డిమెన్షియా అంటే చిత్త వైకల్యం అని కూడా చెప్పుకోవచ్చు. ఇది మెదడులోని వ్యక్తిత్వం, ప్రవర్తన, మాట తీరు గురించి పని చేసే భాగాలపై ప్రభావం చూపిస్తుంది. ఇది మెదడులో ఫ్రంట్ టెంపోరల్ లోబ్స్‌లో ఉన్న న్యూరాన్లకు నష్టం కలిగేలా చేస్తుంది. నిజానికి ఈ సమస్య 40 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల మధ్య ఉన్న వ్యక్తులకు వస్తుంది. ఇలాంటివారు తీపి పదార్థాలు తినాలన్న కోరిక పెరుగుతుంటే, తినకుండా తమను తాము నియంత్రణలో ఉంచుకోవడం చాలా ముఖ్యం.

ఏమిటీ లింక్?
అమెరికా నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ చెబుతున్న ప్రకారం ఆహారంపై ఉన్న ఆసక్తికి, డిమెన్షియా వచ్చే అవకాశానికి మధ్య బంధం ఉంది. ప్రవర్తనలో మార్పులు, తీపి పదార్థాలను అధికంగా కోరుకోవడం వంటి వన్నీ కూడా డిమెన్షియా రాకకు సంకేతాలుగా చెబుతున్నారు. అతిగా తినడం, అతిగా మద్యం సేవించడం, తినేటప్పుడు మర్యాదలు పాటించకపోవడం వంటివి కూడా భవిష్యత్తులో డిమెన్షియా వచ్చే రాకను సూచిస్తున్నట్టే. ఇవే కాదు ఇంకా అనేక లక్షణాలు ఉన్నాయి. తదేకంగా చూడడం, వ్యక్తులతో అధికంగా మాట్లాడడం, చేసే పనిపై దృష్టి పెట్టలేకపోవడం, చేసిన పనే పదేపదే చేయడం వంటివి కూడా భవిష్యత్తులో ఈ వ్యాధి రాకకు సూచనలే.

చికిత్సజి
ఈ వ్యాధికి చికిత్స లేదు. అయితే లక్షణాలను మాత్రం మందుల ద్వారా తగ్గించవచ్చు. వైద్యులు ఈ



వ్యాధి బారిన పడిన వారికి యాంటీ డిప్రెసెంట్స్ ఇస్తుంటారు. ఇది అతిగా తినడం, విచిత్ర ప్రవర్తనలను తగ్గించడానికి సహాయపడతాయి. అలాగే ఫిజియోథెరపీని కూడా సూచిస్తారు. స్పీచ్ థెరపీ ద్వారా కమ్యూనికేషన్ నైపుణ్యాలను మెరుగుపరచడానికి ప్రయత్నిస్తారు. ఏది ఏమైనా అతి స్వీట్లు తినడం మాత్రం ఆరోగ్యానికి అనర్ధదాయకం

AP 4PG 11- 7- 2026 SATURDAYqxp_Layout 1 11-07-2026 07:21 AM Page 4



# టాలీవుడ్ డైరెక్టర్‌తో డేటింగ్ రూమర్స్? ఆ హీరోతో రిలేషన్‌లో ఉన్నానంటూ హీరోయిన్ ట్విస్ట్!



చిత్ర పరిశ్రమలో బ్యాచిలర్ లైఫ్‌ను ఎంజాయ్ చేస్తున్న నటీనటులంతా ఒక్కొక్కరిగా మ్యారేజ్ లైఫ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నా. టాలీవుడ్ నుంచి బాలీవుడ్ వరకు ఈ ట్రెండ్ కొనసాగుతోంది. ఎప్పటి నుంచో ప్రేమాయణం సాగిస్తున్న అమ్మాయిలంతా తమ పార్టనర్స్, కాబోయే భర్తలను పరిచయం చేస్తున్నారు. తాజాగా ఈ లిస్ట్‌లోకి తమిళ నటి బ్రిగిదా సాగా ఎంట్రీ ఇచ్చారు. ఈ వివరాల్లోకి వెళితే..

తమిళనాడుకు చెందిన బ్రిగిదా సాగా.. తొలుత ఆహా కళ్యాణం అనే తమిళ సీరియల్‌లో పవి టీచర్‌గా బాగా ఫేమస్ అయ్యారు. ఈ పాపులారిటీతో సినీరంగం నుంచి ఆమెకు అవకాశాలు వచ్చాయి. 2019లో అయోగ్య అనే సినిమాతో వెండితెర మీదకి అడుగుపెట్టారు బ్రిగిదా. ఆ తర్వాత వర్మా, మాస్టర్ సినిమాలలో నటించారు. వెళన్, ఇరవిన్ నిజాల్, గరుగన్, కొజిపణ్ణై చెల్లాదురై, మార్గాన్, ఇడ్లీ కడాయ్, హాట్ స్పాట్ సినిమాలతో తనకంటూ గుర్తింపు తెచ్చుకున్నారు. సింధూరం, పెదకాపు పార్ట్ 1 సినిమాలతో తెలుగు వారిని కూడా ఆకట్టుకున్నారు.

అందరు హీరోయిన్ల మాదిరిగానే బ్రిగిదాపైనా పలు రూమర్స్ వచ్చాయి. ప్రధానంగా తెలుగు డైరెక్టర్, సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు ఫేమ్ శ్రీకాంత్ అడ్డాలతో బ్రిగిదా రిలేషన్‌లో ఉన్నారంటూ అప్పట్లో వార్తలు వైరల్ అయ్యాయి. తెలుగు, తమిళ ఇండస్ట్రీలలో వీరి వ్యవహారం చర్చనీయాంశమైంది. శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వంలో తెరకెక్కిన పెదకాపు సినిమాలో బ్రిగిదా సాగా నటించారు. ఈ సమయంలో వీరిద్దరి మధ్య ఏర్పడిన పరిచయం ప్రేమగా మారి ఇద్దరూ రిలేషన్‌లో ఉన్నట్లు గాసిప్స్ వైరల్ అయ్యాయి. అయితే ఇద్దరిలో ఎవరూ దీనిపై స్పందించలేదు.

కానీ తమిళ దర్శకుడు, నటుడు పార్థిబన్ అప్పట్లోనే బ్రిగిదా- శ్రీకాంత్ అడ్డాల వ్యవహారంపై ఘాటు వ్యాఖ్యలు చేస్తూ మీడియాపై మండిపడ్డారు. ఇదంతా ఒట్టిదేనని, వీరిద్దరి మధ్య ఎలాంటి బంధం లేదని తేల్చేశారు. శ్రీకాంత్ సతీమణి రాగసుధను తానే కోలీవుడ్‌కి పరిచయం చేశానని, ఇలాంటి వాటిని ఆమె అస్సలు పట్టించుకోదేదని పార్థిబన్ తేల్చేశారు. దాంతో శ్రీకాంత్ అడ్డాల- బ్రిగిదాల రిలేషన్ వార్తలకు చెక్ పడింది. ఇద్దరూ ఎవరి సినిమాలతో వారు బిజీగా ఉన్నారు. ఈ క్రమంలో బ్రిగిదా సాగా సైలెంట్‌గా షాకిచ్చారు. తాను ఒకరితో రిలేషన్‌లో ఉంటున్నానని, ప్రియుడితో ఉన్న ఫోటోను షేర్ చేశారు.

తమిళ నటుడు, యువ హీరో అనంత్ రామ్‌తో తాను రిలేషన్‌లో ఉన్నట్లు తాజాగా ఇన్‌స్టాగ్రామ్ ద్వారా వెల్లడించారు బ్రిగిదా. నా చిన్నప్పుడు అందమైన ప్రేమకథలు కేవలం సినిమాలలో ఉంటాయేమో అనుకునే దానిని, కానీ జీవితం నా కోసం అద్భుతమైన, అందమైన కథ రాసింది. నా ఫిలిం జర్నీలో నా లాంటి అభిరుచులు, కలలు ఉన్న అనంత్ నాకు తారసపడ్డాడు. స్నేహంతో మొదలైన మా బంధం ఇప్పుడు ప్రేమ వరకు వచ్చింది. అంతేకాదు.. మేమిద్దరం ఐ లవ్ యూ అని చెప్పుకుని వదిలేసే రకం కాదంటూ బ్రిగిదా రాసుకొచ్చింది. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతుండగా.. సినీ ప్రముఖులు, అభిమానులు, సన్నిహితులు బ్రిగిదా- అనంత్ రామ్ జోడీకి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. త్వరలోనే గుడ్ న్యూస్ చెప్పాలంటూ ఆకాంక్షిస్తున్నారు. అనంత్ రామ్ కూడా చిన్నా చితకా సినిమాలలో ఇప్పుడిప్పుడే నిలదొక్కుకునే యత్నాల్లో ఉన్నాడు.




# హైదరాబాద్‌లో సల్మాన్ ఖాన్ సందడి.. నయనతార ఎంట్రీతో పెరిగిన అంచనాలు!




బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్ మోస్ట్ అవేటెడ్ ప్రాజెక్ట్ 'హంజ63' షూటింగ్ ఈ వారమే హైదరాబాద్‌లో మొదలు కానుంది. ఈ భారీ షెడ్యూల్ కోసం దర్శకుడు వంశీ పైడిపల్లి ఇప్పటికే నగరంలోని కీలక లొకేషన్లను ఫైనలైజ్ చేశారు. సల్మాన్ రాక కోసం ఇక్కడి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. బాలీవుడ్, టాలీవుడ్ కలయికలో వస్తున్న ఈ క్రేజీ ప్రాజెక్ట్ సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. తమ నగరంలోనే ఇంత పెద్ద సినిమా షూటింగ్ జరుగుతుండటంతో స్థానిక సినీ ప్రియులు ఖుషీ అవుతున్నారు. షూటింగ్ షెడ్యూల్‌ను పక్కాగా ప్లాన్ చేసిన చిత్ర యూనిట్, ఈ వారాంతంలో పనులన్నీ పూర్తి చేసింది. ఈ సినిమా కోసం లేడీ సూపర్ స్టార్ నయనతార తన బిజీ కాల్ షీట్ నుంచి ప్రత్యేకంగా డేట్స్ కేటాయించారు. ఆమె రాకతో ఈ పాన్-ఇండియా ప్రాజెక్ట్‌కు మరింత స్టార్ వాల్యూ పెరిగింది. షూటింగ్ స్పాట్స్ దగ్గర ఫ్యాన్స్ రద్దీని దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ పోలీసులు కూడా ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నారు. హీరోయిన్ డేట్స్ విషయంలో ఉన్న సస్పెన్స్‌కు ఈ అప్‌డేట్‌తో తెరపడింది.

నగరంలోని ఐకానిక్ లొకేషన్లతో పాటు ప్రైవేట్ స్టూడియోల్లో భారీ యాక్షన్ సీక్వెన్స్‌లను చిత్రీకరించనున్నారు. దాదాపు మూడు వారాల పాటు ఈ షెడ్యూల్ కొనసాగనుంది. సల్మాన్ ఖాన్ లుక్ లీక్ అవ్వకుండా చిత్ర యూనిట్ కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకుంటోంది. సినిమా ఫస్ట్ హాఫ్‌కు ఈ షెడ్యూల్ వెన్నెముక లాంటిదని తెలుస్తోంది. ఇప్పటికే స్టంట్ కోఆర్డినేటర్లు, నటీనటులు హైదరాబాద్ చేరుకుని రిహార్సల్స్ మొదలుపెట్టేశారు. షూటింగ్ కోసం సిద్ధమైన నయనతార సల్మాన్ గ్లోబల్ స్టార్‌డమ్, వంశీ పైడిపల్లి మేకింగ్ స్టైల్ కలిసి ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని ఇవ్వనున్నాయి. సౌత్ ఇండియన్ నేటివిటీ మిస్ అవ్వకుండా మేకర్స్ ప్రతి ఫ్రేమ్‌ను జాగ్రత్తగా డిజైన్ చేస్తున్నారు. సల్మాన్-నయనతార జోడీ మధ్య కెమిస్ట్రీ ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. ఈ కాంబినేషన్ సౌత్ మార్కెట్‌లో సినిమాకు భారీ ఓపెనింగ్స్ తెచ్చిపెడుతుందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. నయనతార ఈ ప్రాజెక్ట్‌లో ఉండటం దక్షిణాది రాష్ట్రాల్లో సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసింది. లోకల్ టెక్నీషియన్లతో సందడి సినిమాకు పక్కా రీజినల్ ఫ్లేవర్ తీసుకురావడానికి చాలా మంది తెలుగు టెక్నీషియన్లు ఈ ప్రాజెక్ట్‌లో భాగమయ్యారు. వంశీ పైడిపల్లి ఈ చిత్రాన్ని అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో విజువల్ వండర్‌గా తీర్చిదిద్దుతున్నారు. స్థానిక టాలెంట్‌ను ప్రోత్సహించడం ఈ ప్రాజెక్ట్ ప్రత్యేకత.

# ఆల్ఫా బాక్సాఫీస్ రేస్ ప్రారంభం.. అడ్వాన్స్ బుకింగ్ రెస్పాన్స్ ఎలా ఉందంటే?




బాలీవుడ్ యువ హీరోయిన్లు ఆలియా భట్, శర్వరీ వాఘ్ తమ కొత్త సినిమా 'ఆల్ఫా'తో బాక్సాఫీస్ వద్ద యాక్షన్ మోత మోగించడానికి సిద్ధమయ్యారు. జూన్ 26, 27 తేదీల్లో విడుదలైన కొత్త ప్రోమోలు సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తున్నాయి. జులై 3న విడుదల కానున్న ఈ సినిమా కోసం దేశవ్యాప్తంగా సినీ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. యష్ రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్‌లో వస్తున్న ఈ చిత్రం ఒక సరికొత్త మలుపుగా నిలవనుంది.

ఈ సినిమాలో ఆలియా, శర్వరీ అత్యంత కఠినమైన పోరాట దృశ్యాల్లో నటించారు. ఒక సూపర్ స్పై పాత్ర కోసం ఆలియా భట్ ఎంతో కష్టపడి శిక్షణ తీసుకుంది. శర్వరీతో కలిసి ఆమె చేసే హై-వోల్టేజ్ యాక్షన్ సీక్వెన్స్‌లు ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని ఇవ్వనున్నాయి. ముఖ్యంగా మహిళా ప్రధాన యాక్షన్ సినిమాలను ఇష్టపడే ఆడియన్స్‌ను ఈ చిత్రం భారీగా ఆకట్టుకోనుంది.

ఆల్ఫా అడ్వాన్స్ బుకింగ్ ట్రెండ్స్.. ఇండియా వైడ్ రిలీజ్ డీటెయిల్స్

జులై 3న థియేటర్లలో ఈ సినిమా సందడి మొదలుకానుంది. ఇప్పటికే బుక్‌మైషో, పీవీఆర్ వంటి యాప్స్‌లో అడ్వాన్స్ బుకింగ్ అలర్ట్స్ కనిపిస్తున్నాయి. ఫస్ట్ డే ఫస్ట్ షో టికెట్ల కోసం ఫ్యాన్స్ అప్పుడే పోటీ పడుతున్నారు. మెట్రో నగరాలతో పాటు టైర్-2 సిటీల్లోనూ ఈ సినిమాపై భారీ హైప్ కనిపిస్తోంది.

ఆలియా భట్ 'ఆల్ఫా' తెలుగు వెర్షన్.. ఏపీ, తెలంగాణ స్క్రీన్ అప్‌డేట్స్

తెలుగు రాష్ట్రాల్లోనూ ఈ సినిమా గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది. హిందీతో పాటు తెలుగు డబ్బింగ్ వెర్షన్ కూడా భారీ ఎత్తున విడుదల కానుంది. హైదరాబాద్, వైజాగ్ వంటి నగరాల్లో ఐమాక్స్ , పీఎక్స్ఎల్ వంటి ప్రీమియం స్క్రీన్లలో ఈ సినిమాను వీక్షించవచ్చు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని ప్రేక్షకులకు వరల్డ్ క్లాస్ విజువల్ ఎక్స్‌పీరియన్స్ అందించేలా ప్లాన్ చేస్తున్నారు.

ఆల్ఫా యాక్షన్ డిజైన్.. స్పై యూనివర్స్‌లో సరికొత్త ప్రయోగం

పఠాన్, టైగర్ సిరీస్ వంటి బ్లాక్ బస్టర్ సినిమాల బాటలోనే 'ఆల్ఫా' కూడా రూపొందింది. అయితే, మహిళా స్పైల కోణంలో కథను నడిపించడం ఈ సినిమా ప్రత్యేకత. భారీ బడ్జెట్, విదేశీ లొకేషన్లు, ఖరీదైన స్టంట్స్ ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. ఈ ఏడాది గ్లోబల్ లెవల్లో స్పై జానర్ సినిమాలకు ఈ చిత్రం కొత్త ఊపునిస్తుందని ట్రేడ్ విశ్లేషకులు భావిస్తున్నారు.

ఆల్ఫా ఇన్‌స్టాగ్రామ్ ప్రోమోలు.. అప్‌డేట్స్ మిస్ అవ్వకండి

మంచి సీట్లు మిస్ అవ్వకుండా ఉండాలంటే డిజిటల్ ప్లాట్‌ఫామ్స్‌లో టికెట్ రిమైండర్లు సెట్ చేసుకోవడం మంచిది. లేటెస్ట్ అప్‌డేట్స్, సాంగ్ రిలీజ్ వివరాలు, బిహైండ్ ది సీన్స్ వీడియోల కోసం ఆలియా భట్ అఫీషియల్ ఇన్‌స్టాగ్రామ్ పేజీని ఫాలో అవ్వండి. సినిమా రిలీజ్ కంటే ముందే ఎక్స్‌క్లూజివ్ విషయాలను తెలుసుకోవడానికి ఇది ఫ్యాన్స్‌కు మంచి అవకాశం.

# ది బాయ్ మూవీ రివ్యూ అండ్ రేటింగ్

మర్డర్ కేసులో జైలు శిక్ష అనుభవించిన మేరి లుకా (ఫర్జానా పాలథింగల్) జైలులోనే బిడ్డకు జన్మనిస్తుంది. శిక్షాకాలం పూర్తయిన తర్వాత కొడుకు వాసుదేవ్ (ఆదిశేషన్ కేఆర్)తో కలిసి బయటకు వస్తుంది. తమ ఐడెంటిటీ గురించి తెలియకుండా జాగ్రత్త పడుతూ పలు ప్రదేశాల్లో తలదాచుకొనే ప్రయత్నం చేస్తుంది. ఆ క్రమంలో ఓ వృద్ధురాలి సంరక్షణగా చేరుతుంది. అయితే తన కుటుంబానికి దూరంగా బతుకుతున్న వృద్ధురాలి కోరిక మేరకు చనిపోయిన తర్వాత ఆమె పార్థీవ దేహాన్ని తన ఇంటిలోనే పాతిపెడుతుంది. ఈ విషయం తెలుసుకొన్న కొడుకు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో మేరిని అరెస్ట్ చేస్తారు. ఆ సమయంలో వాసుదేవ్ స్కూల్ వెళ్లడంతో తల్లి నుంచి విడిపోతాడు

మేరీ లుకా ఏ పరిస్థితుల్లో హత్య కేసులో ఇరుక్కొన్నది? మారు పేర్లతో తల్లి కొడుకులు ఎందుకు రహస్య జీవితాన్ని కొనసాగించారు? తమ గతం గురించి కొడుకు ఎలాంటి కథలు చెప్పింది? తల్లికి కొడుకు ఎలా అండగా నిలుస్తాడు? తల్లితో విడిపోయిన తర్వాత వాసుదేవ్ పరిస్థితి ఏమిటి? వాసుదేవ్ ఎలా పెరిగాడు? తల్లిని వెతకడానికి ఎలాంటి ప్రయత్నాలు చేశాడు? తల్లి ఆచూకీ కోసం ఎవరెవర్నీ కలిశాడు? వాసుదేవ్ లైఫ్‌లో అబ్బాస్ (టొవినో థామస్) పాత్ర ఏమిటి? తల్లి, కొడుకు ఎలా కలిశారు? అనే ప్రశ్నలకు సమాధానమే ఈ సినిమా కథ.

తల్లి, కొడుకుల రహస్య ప్రయాణం, ఐడెంటిటీ తెలియకుండా జాగ్రత్త పడటమనే అంశాలతో కథ చాలా స్లోగా సాగుతుంది. ఈ సినిమా సన్నివేశాల్లో డీటెయిలిటీ ఎక్కువ కావడంతో సినిమా కొంత డాక్యుమెంటరీ టచ్ అనిపిస్తుంది. కాకపోతే 70 ఏళ్ల వృద్ధురాలి క్యారెక్టర్ కథలోకి వచ్చిన తర్వాత కొంత ఫన్‌తో సాగడం ఫీల్‌గుడ్‌గా అనిపిస్తుంది. తల్లి, కొడుకులు విడిపోయిన తర్వాత స్టోరీలో ఎమోషన్స్, సెంటిమెంట్ అంశాలు ఎలివేట్ అయ్యేలా చిదంబరం సినిమాను తెరకెక్కించారు. టొవినో థామస్ అతిథి పాత్రలో కనిపించినప్పటికీ.. సినిమా కథకు అంతగా ఉపయోగపడేలా కనిపించదు. కాకపోతే భావోద్వేగంతో సాగే సినిమాగా ఓ హానెస్ట్ అటెంప్ట్ కనిపిస్తుంది. పెర్ఫార్మెన్స్‌కు స్కోప్ ఉన్న సినిమాగా హృదయాలను టచ్ చేస్తుంది. ఈ సినిమాను కొంత ఓపికగా చూడాల్సిన పరిస్థితి ఉంటుంది.

నటీనటుల పెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. ఫర్జానా, ఆదిశేషన్ ఇద్దరు మాత్రమే సినిమాను నిలబెట్టారని చెప్పవచ్చు. వారు తమ పాత్రల్లో జీవించడంతో ప్రతీ సన్నివేశం బాగా పండింది. డిఫరెంట్ షేడ్స్ ఉన్న క్యారెక్టర్‌ను ఫర్జానా చాలా సులభంగా, అలవోకగా పోషించారు. చిన్నవాడైనా పిల్లాడు తన వయసుకు మించిన పరిణతితో ఆకట్టుకొన్నారు. మిగితా పాత్రల్లో కనిపించిన వారు తమ క్యారెక్టర్ల డెప్త్ మేరకు ఫర్వాలేదనిపించారు. ఈ సినిమాకు ప్రధానంగా సినిమాటోగ్రఫి, మ్యూజిక్ పూర్తిస్థాయిలో సపోర్టుగా నిలిచాయి. బ్యాక్ గ్రౌండ్ స్కోరు సన్నివేశాలను ఎమోషనల్‌గా మార్చాయి. ఆటవీ ప్రాంతం, గ్రామీణ ప్రాంతంలో సాగే సినిమా కావడంతో పల్లె, అడవి అందాలను చక్కగా కెమెరాలో బంధించారు. సాధారణంగా భారీ బడ్జెట్ సినిమాలను రూపొందించే కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వెంకట్ కే నారాయణ తొలి ప్రయత్నంగా కంటెంట్ ప్రధానమైన సినిమాతో రావడం కొంత ఆశ్చర్యం కలిగిస్తుంది. అయితే మంచి ఉన్నత నిర్మాణ విలువలతో ఈ సినిమాను అందించారు. చైల్డ్ డ్రామా, మదర్, సన్ రిలేషన్స్, సైకాలజీ సర్వైవల్ థ్రిల్లర్స్ చూడాలనుకొనే వారికి బాలన్: ది బాయ్ చక్కటి ఆప్షన్. కాకపోతే కొంత ఓపికగా చూస్తే మంచి అనుభూతి కలుగుతుంది.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com